# అద్దెకో అమ్మ

ఎ.రాజరాజేశ్వరి



కథ

"నమస్తే అమ్మా! నా పేరు దివాకర్. మీతో కొంచెం మాట్లాడాలి"

"నాతో ఏం పని బాబూ! నా వలన ఏమైనా సహాయం కావాలా?" అంటూ చదువుతున్న పుస్తకాన్ని పక్కన పెట్టి, మంచినీళ్లు అందించింది కమలమ్మ.

చల్లటి నీళ్లు తాగి స్థిమితపడ్డ అతడు ఆమె వైపు పరిశీలనగా చూశాడు. మనిషి ప్రశాంతంగా, హుందాగా ఉంది. అతడు ఒక క్షణం తటపటాయించి "మీరు కాదనకుండా కొద్ది రోజులు మా ఇంటికొచ్చి, మా అమ్మగా ఉండాలి. నా భార్యకిప్పుడు నాల్గవ నెల. నా కూతురు స్మితకి మూడు సంవత్సరాలు. మొదటిసారి ఏ సమస్యా లేకపోయినా, రెండోసారి కాంప్లికేటెడ్ అనిపించడంతో డాక్టరు డెలివరీ అయ్యేవరకూ బెడ్‌రెస్ట్ రికమెండ్ చేశారు"

కమలమ్మ చిరునవ్వుతో చూసింది. "ఇలాంటి సమయంలో నీ భార్యకి తల్లి కానీ, అత్తగారు కానీ దగ్గరుంటే బాగుంటుంది, పరాయిదాన్ని నేను వచ్చే కన్నా"

దివాకర్ గాఢంగా నిట్టూర్చాడు. "ఆ అదృష్టం మాకు లేదమ్మా. పెద్దలను ఎదిరించిన ప్రేమ వివాహం మాది. వారు మనసు కష్టపెట్టుకుని, మమ్మల్ని వెలివేశారు. ఇప్పుడు మాకు ఇంట్లో అమ్మ స్థానంలో పెద్ద దిక్కు చాలా అవసరం. మిమ్మల్ని ఇదివరకు నా ఫ్రెండు పెళ్లిలో.. ఆడ పెళ్లి వారి తరఫున మీరు చూపించిన మర్యాద, పెద్దరికం నన్ను, నా భార్య స్వప్నను చాలా ఇంప్రెస్ చేసింది. మీరయితేనే.. మా కుటుంబంలో ఇమడగలరనిపించింది. పాప మరీ చిన్నపిల్ల కావడాన ప్రతి క్షణం తల్లిని వదలక తిరుగుతుంది. ఇప్పటికీ నేను చాలా శలవులు వాడేశాను. నా భార్యను, పాపను మీ సొంత మనుషులుగా భావించి వారికి అండగా ఉంటే చాలు. మేము అనాథలం కాదు. మాకు ఒక పెద్దదిక్కు తోడుగా ఉందన్న తృప్తి, సంతోషం కలుగుతాయి. దయచేసి నా విన్నపం మన్నించండి"


కమలమ్మ తన అంగీకారం తెలియజేస్తూ చిరునవ్వు నవ్వింది. "సరే బాబూ! నా అవసరం మీకు దాదాపు సంవత్సరం దాకా ఉండొచ్చును. మా ట్రస్టీని కలిసి ఫర్మాలిటీస్ పూర్తి చేసుకుంటే మీ ఇంటికి రావడానికి నేను ఎప్పుడైనా సిద్ధమే"

దివాకర్ కళ్లు మెరిశాయి. "అలాగే అమ్మా! నేను ఇప్పుడే డబ్బు కట్టేస్తాను. రేపు ఉదయాన్నే వచ్చి, మిమ్మల్ని మన ఇంటికి తీసుకు వెళతాను" అన్నాడు ఆమెకు నమస్కరిస్తూ.

'సదా మీ సేవలో' అన్న బోర్డుని ఒకసారి పరికించి, ట్రస్టీ వేదవతిని కలిశాడు. రొటీనుగా ఆవిడ అడుగుతున్న ప్రశ్నలకు, దివాకర్ తన అవసరాన్ని వివరించాడు. "నా భార్యను, పాపను సొంత మనిషిలా.. చూసుకోవటానికి అద్దెకో అమ్మ కావాలి. కమలమ్మగారిని మా ఇంటికి పంపించగలరా?"

వేదవతి రిజిస్టరు తిరగేసింది. "ఆవిడ అందుబాటులోనే ఉన్నారు. మా ఆశ్రమం రూల్సు ప్రకారం ఆవిడ సేవలు ఉపయోగించుకొంటున్నందుకు పదివేలు అడ్వాన్స్ కట్టి, ప్రతి నెలా అయిదు వేలు మా సంస్థకు పే చేయాలి. ఆవిడకి ఏ కష్టం కలగకుండా ప్రేమగా చూసుకోవాలి. ఆవిడ మీతో ఉండడానికి అయిష్టత వ్యక్తపరిస్తే, అగ్రిమెంటు కాన్సిల్ చేసుకొని, వెనక్కి రప్పించుకునే హక్కు మాకు ఉంది. మా కండిషన్స్ ఇష్టమైతే, ఈ ఫామ్ నింపి సంతకం చేయండి"

అతను సంతకం చేసి, "చాలా



థేంక్సండీ! కమలమ్మగారిని రేపు వచ్చి తీసుకెళతాను' అన్నాడు.

వేదవతి చిన్నగా నవ్వి, "ఈ క్షణం నుండీ ఆవిడ కమలమ్మగారు కాదు మీ అమ్మగారు" అంది.

'సదా మీ సేవలో' అనే సంస్థ ఒకప్పుడు దిక్కులేని వృద్ధులకు, నిరుపేదలకు ఆశ్రయం కల్పించే స్వచ్ఛంద సంస్థ. ఆశ్రమంలో చేరినవారు జీవితం నిస్సారంగా, ఎటువంటి ఆనందం లేకుండా గడుపుతుంటే.. ఒకరోజున అనుకోకుండా ఆశ్రమవాసులంతా పెళ్లికి వెళ్లారు. అది ప్రేమ పెళ్లి. బంధువులెవరూ లేక వెలవెల బోతుంటే వీరంతా బంధువుల పాత్రలో ఇమిడిపోయి, కళ్యాణం చాలా సరదాగా, ఆనందంగా జరిపించారు.

ఆ హంగామా చూశాకా వేదవతి మనసులో ఒక పథకం రూపుదిద్దుకుంది. ఇంతవరకూ దాతల దయా దాక్షిణ్యాల మీదా, ఆర్థిక శక్తి ఉండి తమ పోషణకు డబ్బిచ్చే వారి వలన ఆశ్రమ నిర్వహణ జరుగుతోంది. ఎవరికి ఏ అవసరం కలిగినా బంధువుల రూపంలో వారిని పంపిస్తూ 'సదా మీ సేవలో' అని తమ ఆశ్రమానికి పేరు పెట్టి వారి నుండి నిర్ణీత రుసుము వసూలు చేయడంతో తమ ఆర్థిక అవసరాలు తీరడంతోపాటు తమ జీవితంలో పోగొట్టుకున్న ఆనందాన్ని పొందగలుగుతున్నారు.

దివాకర్ కమలమ్మను తనింటికి తీసుకొచ్చాడు. ఇల్లు చూడముచ్చటగా ఉంది. స్వప్న ఆమెను ఆప్యాయంగా పలకరించింది.

వచ్చిన కొత్త మనిషి ఎవరో అర్థం కాక, కర్టెను చాటుకి చేరిన స్మిత ఆవిడ వైపు దొంగ చూపులు చూడసాగింది.

"నానమ్మ వస్తుందని చెప్పాను కదా! స్మితా.. ఇలా వచ్చి నమస్తే చెప్పు" అని తండ్రి పిలవడంతో, స్మిత సిగ్గుపడుతూ వచ్చి నిలుచుంది. ఉంగరాల జుట్టు, పెద్ద పెద్ద కళ్లతో బొద్దుగా ఉన్న స్మితను దగ్గరకు తీసుకుంది కమలమ్మ.

"అమ్మా! ఈ రోజుకి హోటలు నుండీ క్యారేజీ తెచ్చేస్తాను. రేపటి నుండీ నేను వంట చేసి ఆఫీసుకి వెళతాను. మీరు కేవలం స్వప్న, స్మితలకు వేళకు అమర్చండి చాలు" అన్నాడు దివాకర్.

కమలమ్మ వాత్సల్యంగా చూస్తూ అంది. "బాబూ! నాకు అమ్మ స్థానాన్ని ఇచ్చి ఆదరిస్తున్నావు. కాబట్టి నన్ను మీరు అనడం మానేసి, వంట సంగతి మర్చిపో! నేనిక్కడ ఉన్నంత వరకూ సదా మీ సేవలోనే ఉంటాను"

ఆమె పట్ల తన అంచనా తప్పనందుకు దివాకర్ సంతోషంగా ఆఫీసుకి వెళ్లిపోయాడు.

స్మితకి కడుపు నిండా కబుర్లే. అరగంటలో ఆవిడకు మాలిమి అయిపోయి, అల్లరి చేయకుండా అన్నం తినేసి, ఆవిడ తనను వదలి వెళ్లిపోకుండా.. ఆవిడ చేతిని గట్టిగా పట్టుకొని నిద్రలోకి జారుకుంది.

స్వప్నకి కూడా కంచంలో అన్నం పెట్టి, మంచం దగ్గరికి తెచ్చింది. రుచికరమైన భోజనాన్ని కొసరి, కొసరి వడ్డిస్తుంటే స్వప్నకి తల్లి ప్రేమ గుర్తొచ్చి కళ్లు తడిగా మారాయి.

స్వప్న తలకి నూనె రాసి జడ వేస్తూ అడిగింది. "ఇప్పుడు చెప్పమ్మా ఇంత ముచ్చటైన కుటుంబం. ముద్దులు మూట కట్టే పాప. మరి.. మీ అయినవాళ్లకు దూరమైన కారణం?"

"మా తల్లి తండ్రులు మేనరికాల పట్ల మొగ్గు చూపారు. అది మాకు ఎంత మాత్రం ఇష్టం లేదు. ఒకే కాలేజీలో చదువుకున్న మేము పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకోవడంతో, వారి అహం దెబ్బతిని మాతో బంధాన్ని తెంచుకున్నారు. స్మిత పుట్టినపుడు కూడా వారి మనసు కరగలేదు. నా కడుపున పుట్టి, మా మనసులు కష్ట పెట్టారు. భార్యలు ఎందరైనా దొరకొచ్చును కానీ, ప్రపంచంలో ఎక్కడా దొరకనిది తల్లి ప్రేమ ఒక్కటే. మీరు చేసిన పనికి అనాథల్లా బ్రతకండి అని మా అత్తగారు తిట్టారు. కానీ, మిమ్మల్ని చూస్తుంటే మా అత్తగారి మాట అబద్ధం అనిపిస్తుంది" అంటూ ఆమె చేతిని ఆప్యాయంగా పట్టుకుంది.

"మీకు అభ్యంతరం లేకపోతే, మీ గురించి చెప్పండత్తయ్యా! మీరు ఆశ్రమంలో ఎందుకు ఉంటున్నారు. మీకు ఎవరూ లేరా?"


"లేకేమి! నాకు కొడుకు, కూతురు ఇద్దరూ ఉన్నారు. వాళ్లు ఎన్నారైలు. అమెరికాలో ఉన్నారు. నన్ను తీసుకెళ్లే ఓపిక, తీరిక వారికి లేవు. నా పోషణకు అవసరమయ్యే డబ్బు పంపిస్తూ, వారు చేతులు దులుపుకున్నారు. అన్నీ ఉండి ఒంటరితనం భరించలేక వృద్ధాశ్రమంలో చేరాను. నా పోషణకు డబ్బు చెల్లిస్తాను కాబట్టి నన్ను బాగానే చూస్తారు. అయితే మా ట్రస్టీ వేదవతికి సదా మీ సేవలో అన్న ఆలోచన వచ్చి, మా సేవలు అవసరం అయిన వారికి తగిన రుసుం వసూలు చేసి, బంధువుల రూపంలో పంపుతోంది. దీని మూలంగా మా సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాక, అందరికీ దూరమై అనాథలుగా మారిన మా జీవితాల్లో కొన్ని రోజులయినా బంధువులు, బంధాలు అంటూ.. జీవిత నాటకరంగంలో మా ప్రతిభ చూపిస్తున్నాం. నేను మా సంస్థ నుండీ అద్దెకో అమ్మగా వచ్చినా ఆ డబ్బు మా సంస్థకి విరాళంగా ఇచ్చేసి, హృదయ పూర్వకంగానే అమ్మగా జీవిస్తున్నాను. దూరమైన నా పిల్లలను మీ అందరిలో చూసుకుంటున్నాను. ఇదీ నా కథ!"

అందరూ ఉండి కూడా తామే అనాథలు అనుకుంది. పాపం! ఇంత పెద్దవయసులో ఈవిడ కూడా మా బాపతే అనుకుని జాలిగా నిట్టూర్చింది స్వప్న.

వారం తిరిగేసరికి కమలమ్మ ఆ కుటుంబానికి తలలో నాలుకలా అయిపోయింది. 'నానమ్మా..' అంటూ ఆవిడను స్మిత ఒక్క నిముషం కూడా వదలక, ఆవిడ వెనకే తిరుగుతుంటే, ఆ బంధం తమాషాగా ఉంది. స్మిత ముద్దుమాటలు, కొత్తగా నేర్చుకున్న పద్యాలు, స్వప్న, స్మితలతో కమలమ్మ సఖ్యత, ఐకమత్యం చాలా సహజంగా అనిపించడంతో దివాకర్ వీడియోలో చిత్రీకరించాడు.

రోజులు గడిచే కొద్దీ, కమలమ్మను తాము సహాయం కోసం తెచ్చుకున్న మనిషన్న విషయం దాదాపు మరచిపోయారు.

"ఎడారిలో ఒయాసిస్‌లా మా జీవితాల్లోకి ప్రవేశించి ఇంత మమతానురాగాలు పంచుతున్న అమృతమూర్తివి. ఇంత మంచి మనసున్న అమ్మను దూరం చేసుకున్న నీ పిల్లలు నిజమైన మూర్ఖులు. అమ్మా! మా కోరిక మన్నించి ఎప్పటికీ మాతోనే ఉండిపో. ఇక ఆశ్రమానికి వెళ్లాలని ఆలోచన చేయద్దు" అన్నాడు దివాకర్ ఆరా



## సక్సెస్‌ఫుల్ శరత్

కొన్ని తెలుగు చిత్రాల్లో కూడా నటించిన తమిళ హీరో శరత్‌కుమార్ నిన్నటి జులై 14న తన 56వ ఏట అడుగుపెట్టాడు. ఇంత వయసొచ్చినా గ్లామర్ తరగలేదు, రహస్యం ఏంటీ అంటే- 'నేను దేని గురించి పెద్దగా వర్రీ కాను, సిన్సియర్‌గా చేసుకుపోతాను అంతే' అని చెప్పే శరత్ మొదటి భార్య ఛాయకి విడాకులిచ్చి 2001లో నటి రాధికను పెళ్లిచేసుకున్నాడు. వీళ్లిద్దరికీ 2004లో ఓ కొడుకు కూడా పుట్టాడు. తొలి భార్య సంతానమైన వరలక్ష్మి తమిళ చిత్రరంగంలో హీరోయిన్‌గా రాబోతోందిట. హీరో కాక ముందు శరత్‌కుమార్ ఓ జర్నలిస్టు. అందుకనే తాజాగా అతనో పత్రికను పెట్టి దానికి సంపాదకత్వం నిర్వహిస్తున్నాడు కూడా.

టంగా.

కమలమ్మ నవ్వి, స్వప్నకి బత్తాయి రసం తయారు చేసే పనిలో పడింది.

పూర్తి బెడ్ రెస్టు దొరకడంతో స్వప్నకి నెలలు నిండి, పండంటి కొడుకుని కంది. స్మిత ఆవిడను క్షణం కూడా వదలక అంటిపెట్టుకోవడం సంతోషమనిపించినా, ఒక వేళ ఆవిడ ఆశ్రమానికి వెళితే ! స్మిత బెంగ పడితే!

బాబుకి మూడవ నెల రావడంతో, ఆశ్రమం నుండీ వేదవతి ఫోనుచేసింది. "ఈ నెలాఖరుతో కాంట్రాక్టు పూర్తి అయిపోతుంది. ఎప్పుడొస్తున్నారు?" అంటూ.

నిజానికి కమలమ్మకి దివాకర్ దగ్గర జీవితం చాలా నిశ్చింతగా, హాయిగా ఉంది. తనను అద్దెకు తెచ్చుకున్న అమ్మగా కాక, నిజమైన ప్రేమాభిమానాలు చూపిస్తున్నారు. ఇవన్నీ తనకు చెందవలసినవి కావు. ఎప్పటికైనా వీటిని వదలి వెళ్లాల్సిందే. కమలమ్మ దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చింది.

"బాబూ! దివాకర్! నాదొక చిన్న కోరిక తీరుస్తావా?" అని అడుగుతున్న ఆవిడవైపు ఆశ్చర్యంగా చూస్తూ, "ఏం కావాలో అడుగమ్మా! ఇంతవరకూ నీకు ఏమీ ఇవ్వలేకపోయాను" అన్నాడు.

"ఎటువంటి ప్రశ్నలు అడగకుండా నువ్వు చిత్రీకరించిన వీడియో రెండు సిడిలు చేయించు" ఆవిడ కోరికకు లోలోపల ఆశ్చర్యపోయి సి.డి.లు చేయించి ఇచ్చాడు.

తన దగ్గరున్న అడ్రసులు ఒకసారి సరి చూసుకున్న కమలమ్మ "అమ్మా స్వప్నా! నాకొక చిన్న పనుంది. బయటికెళ్లి ఒక గంటలో వస్తాను" అని బయటికెళ్లింది.

ఇది జరిగిన వారం రోజులకు "బాబూ! మా ట్రస్టీ నన్ను రమ్మంటూ ఫోను చేసింది. ఇక్కడ అద్దెకో అమ్మగా నా పాత్ర ముగిసింది. ఇక నన్ను మా ఆశ్రమంలో దింపేస్తావా" అంటున్న కమలమ్మ మాటలకు ఒక్కసారిగా డీలాపడి పోయి, ఆవిడను తమతోనే ఉండమని ఎంతగా బ్రతిమాలినా అంగీకరించలేదు.

"ఊర్లోనే ఉంటాను కదా బాబూ! ఎప్పుడంటే అప్పుడు కలుసుకుందాం. దయచేసి అడ్డు చెప్పక రేపు నన్ను దింపెయ్యండి" అనడంతో ఇక ఏమన లేక ఆవిడను ఆశ్రమంలో దింపి వచ్చాడు. "నానమ్మ కావాలి" అంటూ ఏడుస్తున్న స్మితను ఊరడించడానికి సతమతమయ్యారు.

ఆ మర్నాడు... కాలింగు బెల్ చప్పుడుకి తలుపు తీసిన దివాకరం తన కళ్లను తానే నమ్మలేక, "స్వప్నా అర్జెంటుగారా ఇటు!" అంటూ కేక పెట్టాడు.

గుమ్మం అవతల.. పెళ్లయిన మొదటిసారి.. తమిద్దరి తల్లితండ్రులు నిలబడి ఉండడం అసలు ఊహించలేని సంఘటన! భర్త పిలుపుకి అక్కడికొచ్చిన స్వప్న కూడా వారిని కళ్లప్పగించి చూడడంతో "ఏంటలా చూస్తారు! మమ్మల్ని లోపలికి రానీయరా? మా మనవలేరీ?" అంటూ వారిని నెట్టుకొని లోపలికొచ్చి స్మితను, శ్రీహర్షను చూసి మురిసిపోతూ, వారితో ఆటల్లో పడ్డారు.

అప్పటికి తేరుకున్న స్వప్న ఉక్రోషం పట్టలేక తల్లితండ్రులను చూసి ఏడ్చేసింది. "ఇన్నాళ్లకు మేము గుర్తొచ్చి బ్రతికున్నామో? లేదో? చూడాలని వచ్చారా!" అంది కళ్లు తుడుచుకుంటూ.

వియ్యాలవారు తమ కయ్యాలు మరిచిపోయి మొహమొహాలు చూసుకున్నారు.

"నిన్నటి వరకూ మా మాట కాదని, ఎదిరించి పెళ్లి చేసుకుని, మా పెద్దరికాన్ని కాదన్నారని మీరంటే చాలా కోపం, ద్వేషం ఉండేవి. అయితే, ఆ చల్లని తల్లి కమలమ్మ గారు మా కళ్లు తెరిపించారు. ఇన్ని సంవత్సరాలుగా పంతాలు, పట్టింపులకు పోయి ముచ్చటయిన మీ సంసారం, ముద్దులొలికే మనవలను మూర్ఖంగా దూరం పెట్టాము. ఆవిడ మాకు సి.డి.లు పంపి, నేను ఎంత ప్రేమ చూపించగలిగినా అద్దెకో అమ్మను మాత్రమే! ఈ సి.డి.లు చూసి మీకు ఏమాత్రం మనసు కరిగినా పిల్లను ఆదరించండి అని ఉత్తరం రాశారు. మాలో ఇంత పరివర్తన కలిగించిన ఆవిడ అందరికీ అమ్మ. ఒకసారి ఆవిడను చూపిస్తే, మా కృతజ్ఞతలు తెలియజేసుకుంటాం"

అంత ఆకస్మిక రాకలోని ఆంతర్యం అర్థమైన దివాకర్ కళ్లు చెమర్చాయి. "నాకు దూరమయ్యామని చింతించకండి. ఇంతకు పదింతలు ఆనందం అతి త్వరలో మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది" అనడంలో అర్థం ఇదా! ఆ రోజు సి.డి.కావాలంటే కారణం తెలియకపోయినా ఇచ్చాడు. ఆవిడ తమ తల్లిదండ్రులకు కొరియర్ చేసిందన్నమాట.

"అమ్మ ఆశ్రమానికి వెళ్లిపోయింది. మీరంతా స్నానాలు చేసి, భోజనాలు చేశాకా, మనం వెళ్లి ఆవిడను కలుద్దాం" అన్నాడు మనసంతా కృతజ్ఞత నిండుగా.

'సదా మీ సేవలో' అన్న బోర్డుని ఒకసారి పరికించి, అంతా ఆశ్రమంలోకి ప్రవేశించారు. కమలమ్మ చాలా హడావిడిగా ఉంది. ఆవిడ మొహంలో చెప్పలేనంత సంతోషం తొంగి చూస్తోంది. నానమ్మా అంటూ స్మిత ఆవిడను చుట్టుకుపోవడంతో ఎత్తుకొని ముద్దులాడింది.

"ఏమిటమ్మా! హడావిడి? సామానులు అన్నీ సర్దుకుంటున్నారు. మళ్లీ ఎక్కడికైన వెళుతున్నారా?" అన్నాడు దివాకర్.

కమలమ్మ కళ్లు మెరిశాయి. "అవును బాబూ! ఇన్ని సంవత్సరాల తర్వాత నా జీవితంలోకి వెలుగు రేఖలు వస్తున్నాయి. ఆ రోజు సి.డి.లు మా పిల్లలకు కూడా పంపించాను. ఇండియాలో అద్దెకో అమ్మగా నా జీవితం ఇలా సుఖంగానే గడిచిపోతున్నా, మీరు అమ్మను మాత్రమే కాదు దూరం చేసుకున్నది మీ పిల్లలకు మంచి చెడ్డలు నేర్పించే ఒక పెద్ద దిక్కు నానమ్మను కూడా అని రాయడంతో, నేను ఊహించినట్టుగానే, మీ వాళ్ల మనసులతో పాటు, నా కొడుకు మనసు కూడా కరిగి నన్ను తనతో తీసుకు వెళ్లడానికి బయలుదేరి వస్తున్నట్టు ఫోను చేశాడు. ఇక అసలైన అమ్మగా నా కొడుకు దగ్గరకు శాశ్వతంగా వెళ్లిపోతున్నాను" అంది ఆనందంగా.

"చాలా సంతోషమమ్మా, ఇన్నాళ్లకు మీ కుటుంబం దగ్గరకు మీరు వెళుతున్నందుకు" అన్నాడు ఆమెను అభినందిస్తూ.

"నా అంచనా నిజమైతే వీరు మీ తల్లిదండ్రులు కదూ!" అంటున్న ఆమె మాటలకు జవాబుగా వారి మొహాల్లో చిరునవ్వు తొంగిచూసింది.

☆

## 'రా...వన్'

షారుఖ్ ఖాన్ హీరోగా'రా..వన్' అనే వెరయిటీ సినిమా షూటింగ్ గుట్టు చప్పుడు కాకుండా జరుగుతోందని బాలీవుడ్ సినీజనాల ఉవాచ. ఇందులో హీరోయిన్‌గా కరీనా కపూర్ నటిస్తోందట.దాదాపు పదేళ్ల తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్నారు. బోల్డన్ని గ్రాఫిక్స్‌తో ఓ సైన్స్‌ఫిక్షన్‌గా ఈ సినిమా వుండే అవకాశాలు న్నాయని అంచనాలు వేస్తున్నారు. టైటిల్‌ని పలికేటప్పుడు ఇటీవలే వచ్చిన 'రావణ్' (రా..వన్) లాంటి సౌండ్ వస్తోంది కదా! అయితే 'రావణ్' దారుణ పరాజయాన్ని చవిచూసింది. ఈ 'రా..వన్' మాత్రం హిట్టవుతుందనే ఆశిద్దాం.

